విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

చంటిబాబు కుమార్తెను ఆశీర్వదించిన సీఎం జగన్

విశాలాంధ్ర - జగ్గంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక చేరుకుని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కుమార్తెను ఆశీర్వదించారు. సీఎం జగన్ ఉదయం 11.20 నిమిషా లకే రావాల్సి ఉండగా 12.00 గంటలకు ఇర్రిపాక చేరుకున్నారు. చంటిబాబు కుమార్తెను ఆశీర్వదించి బయలుదేరి వెళ్లారు. ఈయన వెంట మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తదితర మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పెద్దాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో పోషక ఆహార పదార్థాలను, పండ్లను అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి. సత్యనారాయణ రోటరీ క్లబ్ సభ్యులు పోతుల వీర్రాజు మాట్లాడుతూ ప్రతి నెల పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోను, సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలోనూ గర్భిణులు ఎంతమంది ఉంటే అంతమందికి పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్‌బ్యాంక్ చైర్మన్ కెవిఎస్ఆర్‌కే చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూను పరామర్శించిన ఎమ్మెల్సీ త్రిమూర్తులు

విశాలాంధ్ర - జగ్గంపేట : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూను పలువురు పరామర్శించారు. సోదరి వినియోగంతో బాధపడుతున్న నెహ్రూను బుధవారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పరామర్శించి, తోట నాగలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాగలక్ష్మి కుమారుడు నెహ్రూ అల్లుడు తోట సర్వారాయుడుకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట గాంధీ పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కొండవరం పంచాయతీ శివారు సొంటి వారి పాకలో మా భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొనగా గ్రామ మహిళలు వర్మకు రాఖీలు కట్టి హారతులు అందించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటి సూపర్ సిక్స్ కార్యక్రమాలు, మహాశక్తి ద్వారా మహిళలకు అందే పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ఉచిత బస్సు ప్రయాణం గురించి అందరికీ వివరించారు. జగన్ ఇచ్చే పథకాలు కన్నా చంద్రబాబు మహానాడు వేదికగా ప్రకటించే టీడీపీ పథకాలు బాగున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని చోట్ల అభివృద్ధి చేసి అన్ని వర్గాలు వారిని సమానంగా చూసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనిసెట్టి సత్యానంద రెడ్డి, గాది రాజుబాబు, వేమగిరి రాంబాబు, కటారి రాజుబాబు, బత్తుల చైతన్య రాజేష్, గాది సత్తిపండు, కురాకుల సుధాకర్, వాసంసెట్టి నరసింహ మూర్తి, గుతుర్తి రమణ, గుతుర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన జాలెం సుబ్బారావు

విశాలాంధ్ర - మామిడికుదురు : యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నేత నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసినట్లు పి గన్న వరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా మామిడికుదురు మండలంలోని నగరం గ్రామంలో స్థానిక విలేఖరులతో జాలెం సుబ్బారావు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ నియోజకవర్గమైన చింతలపూడిలో నారా లోకేష్‌చేస్తున్న పాదయాత్రలో రెండు రోజులపాటు తాను కూడా పాల్గొన్నానని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కొండేటి ఆనంద్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, నగరం వార్డు నెంబర్ కోళ్ల సురేష్‌లతో పాటుగా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని రాష్ట్రంలో నిర్వీర్యమైన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో పాటుగా కార్పొరేషన్ నిధులు, ఎస్సీ సంక్షేమ పథకాల పునరుద్ధరణకు కృషి చేయాల్సిందిగా, విదేశీ విద్యా విధానానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టేందుకు కృషి చేయాల్సిందిగా నారా లోకేష్ బాబును కోరినట్లు జాలెం తెలిపారు.

కాకినాడ సెజ్ గతేంటి?

17ఏళ్లుగా నిరుపయోగంగా 8,320 ఎకరాలు

రియల్ ఎస్టేట్‌కు అమ్మేస్తారా!

విశాలాంధ్ర - కాకినాడ : పారిశ్రామిక సంస్థల నిర్మాణ ప్రగతి లేకుండా కాకినాడ సెజ్ భూములు వివిధ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి మారుతుండటం వలన తుదకు రియల్ ఎస్టేట్ మాఫియాకు చేరే విధంగా తయారు చేస్తున్నారని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. 17 ఏళ్ల క్రితం కాకినాడ సెజ్‌కు సేకరించిన 8వేల320 ఎకరాల భూముల్లో అరకొర అక్వా ప్రొడక్ట్స్ 600ఎకరాల్లో డ్రగ్ యూనిట్ వుండగా మిగిలిన భూములు నిరుపయోగంగా మారాయన్నారు. సెజ్ వాటా రియాల్టీకి జెఎస్‌డబ్ల్యూకి పంతులవారీ దారాదత్తం అవుతున్న ధోరణి అనుమానాలకు తావిస్తోందన్నారు. పారిశ్రామిక భారీ కర్మాగారాల నిర్మాణానికి సెజ్ భూములు ఇవ్వాలని అలా కాకుంటే ఎవరి దగ్గర భూసేకరణ చేశారో వారికే వారి భూములు తిరిగి అప్పజెప్పాలన్నారు. చిత్తశుద్ధిగా సెజ్ ప్రయోజనాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు అభ్యసన సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - నిడదవోలు : రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో గొన్నాబత్తుల రామారావు ఆర్థిక సహకారంతో విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి, పందలపర్రు, గోపవరం, కోరుపల్లి, జీడిగుంట, పెండ్యాల, కలవచర్ల, మునిపల్లి గ్రామాలలోని 16 ప్రభుత్వ పాఠశాలలలో ఒకటవ తరగతి విద్యార్థులకు అభ్యసనా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలోని రుగ్మతలను రూపుమాప వచ్చున్నారు. విద్యాభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారం మరువలేనిదన్నారు. మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలోని ఒకటవ తరగతి విద్యార్థులకు అభ్యసనా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పొలాదాసు శ్రీనివాస రావు, కార్యదర్శి గుంటుపల్లి వెంకట నాగ శివకుమార్, కోశాధికారి కాళ్ళ రాంబాబు, మానెం రాంబాబు, మారిశెట్టి అమ్మిరాజు, రోటరీ డిస్ట్రిక్ట్ ఎక్స్‌టెన్షన్ చైర్ గోపిరెడ్డి శ్రీనివాస్, ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

క్లెయిమ్‌ల విచారణ పారదర్శకంగా చేయండి

బిఎల్ఓలకు కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : ఇంటింటికి ఓటర్ల సర్వేలో భాగంగా ఫారం-7 ద్వారా వచ్చిన ఓట్ల తొలగింపు క్లెయిమ్‌ల వాస్తవికతను నిర్ధారించడంలో బిఎల్వోలు మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ సిహెచ్ నాగ నరసింహారావు సూచించారు. బుధవారం ఆయన 11, 21,23,29, 55, 71, 74,116,119,123 నెంబర్ పోలింగ్ స్టేషన్ల పరిధిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఐదు కన్నా ఎక్కువ ఓట్ల తొలగింపునకు సంబంధించి వచ్చిన ప్రతిపాదనలపై విచారించారు. వచ్చిన క్లెయిమ్‌ల వాస్తవికతను నిర్ధారించుకున్నారు. ఫారం-7 ద్వారా వచ్చిన దరఖాస్తులపై కూడా ఆయన ఆరా తీశారు. ఎటువంటి ఫిర్యాదులు, పొరపాట్లకు ఆస్కారం లేకుండా క్లెయిమ్‌ల విచారణను మరింత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అక్టోబర్‌లో విడుదలయ్యే మొదటి ముసాయిదా లోపుగా ఈ మొత్తం ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బిఎల్వోలు, సూపర్వైజరి అధికారులు ఉన్నారు.

ముమ్మరంగా వర్జీనియా పొగాకు నారుమడులు

విశాలాంధ్ర-దేవరపల్లి: మెట్ట ప్రాంతంలో వర్జీనియ పొగాకు నారుమడులు ముమ్మరంగా కట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది వర్జీనియా పొగాకు ధర ఆశాజనంగా ఉండటంతో రైతులు ఉత్సాహంగా సాగుపై దృష్టి పెట్టారు. పొగాకు చరిత్రలో ఈ ఏడాది ఒక సువర్ణ అధ్యాయం. కిలో ధర 284 వరకు పలికింది. సరాసరి రూ.247 వరకు ఉండటంతో రైతులు ఉత్సాహంగా పంట సాగుపై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికి వర్జినియ నారుమడులు 83 రకం ఏడు రకం వంటి వంగడాలను నారుమడులను కడుతున్నారు. మరి కొంతమంది ట్రేల్లో కూడా నారుమడులను పెంచుతున్నారు. గతంలో పొలం కౌలు తక్కువగా ఉండేది. ఈ ఏడాది పొగాకుధరలు ఆశాజనంగా ఉండటంతో కౌలుధర ఎకరం 50 వేల రూపాయల వరకు పలుకుతోంది. అక్టోబర్ నెలలో పొగాకు నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

వైద్య రంగంలోకి బిటిఐఇఐ

విశాలాంధ్ర - కాకినాడ : యునైటెడ్ కింగ్డమ్ స్కాట్లాండ్ దేశానికి చెందిన బిటిఐఇఐ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో ఆసుపత్రులను నిర్మించేం దుకు సన్నాహాలను సిద్ధం చేస్తున్నది. ఇంతకాలం స్కాట్లాండ్ దేశంలో రియల్ ఎస్టేట్, వేర్ హౌసింగ్ వంటి రంగాల్లో రాణించిన బిటిఐఇఐ కాకినాడ జిల్లాలో ఆసుపత్రుల నిర్మాణ రంగంలోకి ప్రవేశించింది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం కాకినాడ జీఆర్టి గ్రాండ్ హోటల్లో వెల్లడించారు. ఈ సందర్భంగా బీటీఐఇఐ డైరెక్టర్ నీల్ లాల్ మాట్లాడుతూ తమ పూర్వీకులు దేశంలోని పంజాబ్ రాష్ట్రంనకు చెందిన వారని స్కాట్లాండ్లో తాను స్థిరపడినట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలో ఆసుపత్రులు నిర్మించాలని తలచామన్నారు. కాకినాడ పరిసరాల్లో మూడు ప్రదేశాలను ఎంపిక చేస్తామని వాటిలో ఒకచోట ఈ ఆసుపత్రుల సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. అనంతరం దీనికి సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చు కున్నారు. ఈ సమావేశంలో ప్రతినిధులు పంతం సందీప్, రాజా రత్నకుమార్, కర్రి పూజ తదితరులు పాల్గొన్నారు.

బొంతుకు ఘన సత్కారం

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్ర ప్రదేశ్ ఫిల్మ్ ఫెడరేషన్ ఎంప్లాయ్ యూనియన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ జనరల్ సెక్రెటరీగా నియమితులైన బొంతుశివాజీకి ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొమ్మూరి ప్రసాద్, సెక్రటరీ దొమ్మేటి సాయిబాబు, ఉపాధ్యక్షులు మోకా వెంకట సుబ్బారావు, నంబూరి నరేష్, మేడిచర్ల త్రిమూర్తులు, చింతలపూడి సత్తిబాబు, వర్రే బాబి, వలవల శివరావు, బొంతు శివాజీ, పిండి రాజా, గునిశెట్టి రమేష్, నార్కట్పల్లి భద్ర రావు, సింగంశెట్టి సురేష్, తట్టవర్తి శ్రీనివాసు, గుప్తా ఆశెట్టి శ్రీను, దూరి రాజేష్, కొట్టోజు సుబ్బారావు, వెంపరాల భాస్కర్ శాస్త్రి, అరిగెల తేజ వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రైమ్ 2.0 విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టారు. ఇటీవలే ప్రభుత్వం నూతన విధానంలో ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 విధానం వల్ల రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు, దస్తావేజు లేఖరులు, సహాయకులు, డాక్యుమెంట్ ఆపరేటర్లు, స్టాంపు వెండర్లకు ఎంతో నష్టపోయే అవకాశం ఉందని నిరసన ద్వారా తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వం ఈ విధానాన్ని విరమించుకొని బ్రిటిష్ కాలం నాటి నుండి కొనసాగుతున్న పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖరులు రెండు రోజులపాటు చేపడుతున్న ఈ నిరసనలో భాగంగా ప్రత్తిపాడు దస్తావేజు లేఖర్లు మొదటి రోజు పెన్డౌన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల పంచదార్ల నాగేశ్వరరావు, అత్తి ఉమామహేశ్వరరావు, చిలకమర్తి భాస్కరరావు, సింగిలిదేవి బాబ్జి, పంచదార్ల రాంబాబు, రాయవరపు హనుమంతరావు, అనిశెట్టి బెన్నయ్య దొర, మదినే దొరబాబు, మణికంఠ స్వామి, భీమిరెడ్డి చంటి, ఆనంద్, లక్ష్మణ్, భారతి, గిరి, వెంకటరమణ, రమేష్, నాగేశ్వరరావు, శ్రీను, సుందరి, తదితరులు ఆందోళన చేపట్టారు.

పరిశుభ్రతమైన నీటిని త్రాగాలి

విశాలాంధ్ర - శంఖవరం : పరిశుభ్రమైన నీటితోనే సంపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చని మండపం గ్రామ సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం అన్నారు. మండలంలోని మండపం గ్రామంలో బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాణిక్యం మాట్లాడారు. జల జీవన్ మిషన్ గ్రామీణ ప్రజలకు గణనీయమైన సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. ముఖ్యంగా మహిళలు, యువతులు, వారి రోజువారీ గృహ అవసరాలను తీర్చడానికి బిందెలతోనీటిని మోసుకెళ్లే భారం తప్పుతుందని అన్నారు. వై వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా నీటిపై శ్రద్ధ తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లలిత, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు వేల్పుల రమణ, దూలిపూడి మాణిక్యం, ఏఎన్ఎం సుష్మ, ఆశా నాగమణి, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అడిగిందే తడవు...ఆపన్న హస్తం

- గొప్ప మనసుతో స్పందించి సాయం అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- అర్జీ ఇచ్చిన మూడు గంటల్లోనే కిడ్నీ వ్యాధి బాధితురాలికి ఉద్యోగ నియామక పత్రం

విశాలాంధ్ర - కాకినాడ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, తొత్తరమూడి గ్రామానికి చెందిన గన్నవరపు ఝాన్సీరాణి కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు. 32 ఏళ్ల ఝాన్సీరాణికి పెళ్లయి..ఇద్దరు మగపిల్లలు కూడా ఉన్నారు. భర్త కూలి పనితో వచ్చే అంతంత మాత్రం ఆదాయమే కుటుంబానికి ఆధారం. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదు. బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగ్గంపేట మండలం, ఇర్రిపాక రాగా హెలిప్యాడ్ వద్ద ఝాన్సీరాణి..ముఖ్యమంత్రిని కలిసి తమ దీన పరిస్థితిని వివరించింది. ఎలాగైనా ఆదుకోవాలని..ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేయగా..అధైర్యపడొద్దని తప్పకుండా ఆదుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో మాట్లాడి ఝాన్సీరాణికి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగం ఇప్పించాలని సూచించారు. దీంతో కలెక్టర్ కృతికా శుక్లా కార్యక్రమం ముగిసిన వెంటనే క్యాంపు కార్యాలయానికి ఝాన్సీరాణిని తీసుకెళ్లి ఆమె విద్యార్హతలు డిగ్రీ, డీఈడీతో పాటు పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్ (పీజీడీసీఏ)ను పరిశీలించి..వికాస సంస్థ సమన్వయంతో రూ.14 వేల ప్రారంభ వేతనంతో ఇంటి నుంచి పనిచేసేలా కోజెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రాన్ని అందించారు. దీంతోపాటు ఉచిత వైద్య పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్తను ఆదేశించారు. అడిగిందే తడవు తమ కుటుంబానికి ఆపన్నహస్తం అందించి తమ జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఝాన్సీరాణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలి

విశాలాంధ్ర - ఆలమూరు : విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రామచంద్రపురం డివిజనల్ ఉపవిద్యాశాఖాధికారి షాలేము రాజు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆలమూరు, మండపేట, కపిలేశ్వరపురం మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఒకరోజు తెలుగు, గణితంలో అంశాలపై పాఠశాల సముదాయాల సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి షాలేము రాజు పాల్గొని పరిశీలించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా షాలేము రాజు మాట్లాడుతూ ఈ ఒకరోజు సముదాయ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని పాఠ్యపుస్తక తాత్వికత, పాఠం స్వరూప స్వభావాలు, అమరిక, పాఠ్య బోధనా సోపానాలు, నిరంతర సమగ్ర మూల్యాంకనం, అభ్యసన ఫలితాలపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల రాతల్లో దొర్లుతున్న అక్షర దోషాలను నివారించేందుకు ఉపాధ్యాయులు తగిన కృషి చెయ్యాలని సూచించారు. సీఎంఓ సుబ్రహ్మణ్యం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆలమూరు సముదాయ అధ్యక్షులు, రాజపత్ర ప్రధానోపాధ్యాయుడు భమిడిపాటి అప్పాజీ, ఆర్పి బి. జనార్దన్ ఉన్నారు.

శ్రీ భారతీ విద్యార్థికి నవోదయ సీటు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి శ్రీ భారతీ విద్యానికేతన్‌లో చదువుతున్న లంపకలోవ గ్రామానికి చెందిన విద్యార్థి మద్దినాల నివేది ఓపెన్ క్యాటగిరీలో నవోదయకు సీటు కైవసం చేసుకున్నాడు. శ్రీ భారతి విద్యానికేతన్‌లో నవోదయకు ఎనిమిది మంది కోచింగ్ ఇవ్వగా, ఓపెన్ క్యాటగిరీలో సీటు దక్కించుకున్న నివేద్‌ను శ్రీ భారతి విద్యా సంస్థల అధినేత సుంకర వీరబాబు అభినందించారు. కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

IN THE COURT OF HONB'E I ADDL. SENIOR CIVIL JUDGE: KAKINADA

I.P.NO.32 / 2023

Between:

Tirri Sivaji ...Petitioner

And

Suvvada Gangamma & 2 Others ...Respondents

To Respondents:

1. **Suvvada Gangamma**, W/o. Naidu, R/o. Ramalayam Street, Turangipeta, Jagannaickpur, Kakinada.
2. **Surada Durgarao**, S/o. Kodandarao, R/o. Ramalayam Street, Turangipeta, Jagannaickpur, Kakinada.
3) **Perla Nookaraju**, S/o. Satyarao, R/o. Ramalayam Street, Turangipeta, Jagannaickpur, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.**21-09-2023** తేదీన ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

S. MURTUJA, Advocate

Kakinada, Cell: 9652538888

ప్రభుత్వ జూనియర్ కాలేజీకి నిధులు మంజూరు చేయండి

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించి నాలుగున్నర సంవత్సరాలైనా నిధులు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ మండల నిర్మాణ మహాసభ ఎస్కే మునీర్ భాష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ గోపాల పురం ప్రభుత్వ జూనియర్ కాలేజీకి నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధి కారులకు పలుమార్లు వినతిపత్రం సమర్పించినా అవి కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుకోవడానికి తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చింతలపూడి సునీల్ ధ్వజమెత్తారు. కనీసం మంచినీటి సదుపాయాలు, మహిళలకు టాయిలెట్స్ , లైబ్రరీ, సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ల్యాబ్ తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎస్.కె. మునీర్ భాష, సెక్రటరీగా ఆర్. జగదీష్, 12 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జె. రామ్ చరణ్, యు. సుదర్శన్, కే. వీర మహి, ఎం. సాయి, జి. దివాకర్, ఎం. వెంకట పవన్, సిహెచ్. రిక్కి పాల్గొన్నారు.

పడకేస్తున్న సేవలకు స్పందించిన కలెక్టర్

- విశాలాంధ్ర వార్తకు స్పందన

- కార్యదర్శుల నియామకం

విశాలాంధ్ర - సీతానగరం: పంచాయతీలలో పడకేస్తున్న సేవలకు కలెక్టర్ స్పందించారు. విశాలాంధ్ర జాతీయ దిన పత్రికలో ఆగస్ట్ 23వ తేదీన వచ్చిన కథనానికి కలెక్టర్ స్పందించారు. రఘుదేవపురం, ఇనుగంటివారిపేట గ్రామాలకు కార్యదర్శులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ మాధవి లత జిఓ జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శుల కొరతతో గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీరు వంటి సమస్యలు ఉత్పనం అవుతున్నాయని, తక్షణమే రెండు పంచాయతీలకు కార్యదర్శులను నియమించినట్టు జిఓలో పేర్కొన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ మాధవి లతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల పక్షాన నిలిచిన విశాలాంధ్ర పత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

లేఖర్ల, స్టాంప్ వెండర్ల పొట్ట కొట్టవద్దు

విశాలాంధ్ర - తాళ్లపూడి : రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, స్టాంప్ వెండింగ్ కార్యక్రమా ల్లో మార్పులు తీసుకు వస్తూ, ప్రైం 2.0 నూతన విధానం ప్రవేశపెట్టడం వల్ల ఈ వ్యవస్థల పైనే ఆధారపడిన అనేక మంది జీవితాలు వీధిన పడతాయని లేఖర్ల సంఘ నాయకులు గుండా రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోకి వచ్చే గోపాలపురం, తాళ్ళపూడి మండలాల కు చెందిన లేఖర్లు వారణాసి రవి, శ్రీనివాస్, జి. సత్యనారాయణ, ఆకుల గణేష్, వి. చంద్ర శేఖర్ రెడ్డి, ఎం. వెంకటరమణ మూర్తి, డి.కృష్ణమూర్తి తదితరులు రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపారు. కొత్త విధానం లోపభూయిష్ట మైనదని, రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా కేవలం సెర్టిఫికెట్స్ జారీ చెయ్యటం, ఆస్తుల కు సంబంధించిన కీలక అంశాలు పేర్కొనడం కుదరదని అన్నారు. పాత విధానాలనే కొనసాగించాలని కోరారు. అనంతరం రిజిస్ట్రార్ కు వినతి పత్రం అంద చేశారు.

నవరత్నాలతో పేదలందరికీ లబ్ది

విశాలాంధ్ర - నిడదవోలు : జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలతో పేదలందరికీ లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు అన్నారు. నిడదవోలు రోటరీ క్లబ్ ఆడిటోరియంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా మంజూరైన 95 ఇళ్లపట్టాలను నియోజకవర్గ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకునేందుకు అనుకూలంగా జగనన్న కాలనీ లేఔట్ ను మట్టితో మెరక చేయించినట్టు తెలిపారు. జగనన్న కాలనీ లేఔట్‌లో వాటర్ పైపులైన్, కరెంటు పనులను పూర్తిచేయిస్తామని తెలిపారు. లబ్దిదారులకు ప్రభుత్వం తరపున మంజూరయ్యే సిమెంట్, ఇసుక, ఐరన్ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడమే కాకుండా, వారి ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వెన్నంటే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ,వైస్ చైర్మన్లు యలగడ బాలరాజు, జీ. వెంకటలక్ష్మి, పట్టణ కౌన్సిలర్స్, పట్టణ ఇన్‌చార్జి చాంద్ బాషా, జిల్లా వైసీపీ సెక్రెటరీ మద్దిపాటి ఫణీంద్ర, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, సచివాలయ కన్వీనర్లు, హౌసింగ్ అధికారులు, వైఎస్ఆర్సిపి జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దస్తావేజులేఖర్లు పెన్ డౌన్

నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర - అనపర్తి : డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 విధానం అమలు చేయనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లా రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులకు ఉత్తర్వులు అందాయి. ఈ నూతన విధానం తమ జీవన భృతికి విఘాతం కలిగించడమే కాక ప్రజల ఆస్తుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని దస్తావేజు లేఖర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనపర్తిలో దస్తావేజు లేఖర్లు ప్రైమ్ 2.0 వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ రిజిస్టర్ కె ఎస్ ఆర్ కె నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు.2.0 ప్రక్రియ నిలిపివేసి పాత విధానంలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బోరున విలపించిన సర్పంచ్ సావిత్రి

విశాలాంధ్ర - అనపర్తి : వైసీపీ నాయకులు కొందరు తనను, తన భర్త అబ్బున్న రెడ్డి, కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ సర్పంచ్ నల్లమిల్లి అబ్బున్న రెడ్డి సావిత్రి బోరున విలపించారు. బుధవారం దుప్పల పూడిలో సర్పంచ్ నల్లమిల్లి సావిత్రి విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ సభ్యత్వానికి తాను, తన భర్త తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరో ఐదుగురు రాజీనామా చేసినట్టు ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా నేను, నా భర్త రాజకీయాల్లో కొనసాగుతున్నామని 2013 , తర్వాత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి సర్పంచిగా గెలవడం జరిగిందని ఆమె తెలిపారు. పూటకి, రోజుకో పార్టీ మార్చే ఊసరవెల్లిలను వైసిపి నాయకులు చేరదీసి మాపై నిరాదర ఆరోపణలు చేస్తూ క్రిమినల్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారంటూ బోరున ఏడ్చారు. ఇటువంటి కక్ష సాధింపు చర్యలు తట్టుకోలేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సర్పంచ్ సావిత్రి తెలిపారు.

దాతల సహకారంతో దేవాలయాలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు దాతలు సహకారంతో నూతన దేవాలయాలు, పురాతన దేవాలయాలు అభివృద్ధి చేయాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. బుధవారం గణపవరం మండలం, కేశవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి దేవాలయానికి అభివృద్ధి కమిటీలు వేసి వాటి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు దండు మురళి కృష్ణంరాజు, గ్రామ సర్పంచ్ మిడతాని కామేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు వేగేశ్న విజయ దుర్గేష్ నందిని, మిడతాని నాగేశ్వరావు, తోట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళా ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - ఉంగుటూరు : రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకి మహిళా ప్రజాప్రతినిధులు బుధవారం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోదరిసోదరుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్ర ప్రతీక రాఖీ పౌర్ణమి అని అన్నారు. రాష్ట్రంలో మహిళలు అందరికి ఒక అన్నగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కి మహిళలందరూ అండగా నిలవాలని కోరారు. ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, రాయి లక్ష్మి, సర్పంచి సునీత, జిల్లా వైయస్సార్ పార్టీ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మందా జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ కళ్యాణమండపంలో శ్రావణ పౌర్ణమి వేద సభ

విశాలాంధ్ర - గణపవరం: శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని వేదసభ నిర్వహించినట్లు బ్రాహ్మణ సంఘం నాయకులు కాళ్ళకూరి సత్యనారాయణ మూర్తి తెలిపారు. గణపవరం మండలం సరిపల్లి గ్రామంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపంలో బుధవారం వంద మంది వేద విద్యార్థులతో నాలుగు వేదాలతో కూడిన పరీక్షలు చేయడానికి అధికారులు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు కళ్యాణ మండపంలో వేద మంత్రాలతో పూజలు చేస్తారు. ఈ వేద విద్యార్థులకు భోజన వసతులు కల్పించిన గణపవరం గ్రామానికి చెందిన సాగిరాజు సుబ్బరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంధ్యాల రామలింగరాజు, సాగిరాజు సాయి రాజు, ఆదిత్య వర్మ, దెందుకూరి ప్రసాదరాజు, ప్రజలు పాల్గొన్నారు.

2న ఉంగుటూరుకు లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర -ఉంగుటూరు : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వచ్చే నెల రెండో తేదీన మధ్యాహ్నం ఉంగుటూరు మండల వస్తుందని ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. బుధవారం ఉంగుటూరు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. పాదయాత్రకు సంబంధించి టీడీపీ ముఖ్యనాయకులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పాదయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. అలాగే పాదయాత్రకు సంబంధించి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇక్కడే లోకేష్ కు టిడిపి నాయకులకు కార్యకర్తలకు లంచ్ బ్రేక్ ఉంటుందని గన్ని అన్నారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి చందు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాతూరి విజయ్ కుమార్, నల్ల ఆనంద్ కుమార్, కడియాల రవిశంకర్, బందారు మధుబాబు, ఇమ్మని గంగాధర్, నేకూరి ఆశీర్వాదం, గంటా యువరాజు, డిడ్ల శ్రీనివాసు, సప్ప వీరబాబు, పాతూరి సత్యనారాయణ, పుసులూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ హౌస్ సర్వే

విశాలాంధ్ర-ఉంగుటూరు : నేషనల్ హెల్త్ హౌస్ సర్వే టీం 8మంది సభ్యు లతో మూడురోజుల పాటు ఉంగుటూరు గ్రామంలో సర్వేచేస్తున్నారు. టీం సభ్యులు బుధవారం ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసు కుంటు న్నారు. టీం సభ్యులకు ఉంగుటూరు భద్రకాళి అమ్మవారి ఆలయం వద్ద ఉన్న గెస్ట్‌హౌస్‌లో విడిది ఏర్పాటు చేశారు. కాగుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, భద్రకాళి సేవాదళ్ చైర్మన్ పాతూరి వంశీకృష్ణ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

విశాలాంధ్ర- ఉంగుటూరు : కుల, మత,రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ నివేశన స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఉంగుటూరు శాసన సభ్యుడు పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గుర్తించిన 25 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు ఇచ్చిన పట్టాలకు స్థానిక విఆర్వోలు భూమి ఎక్కడ ఉందో చూపిస్తారని అందులో ఇల్లు కట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి రూ.1,80,000 రుణం ఇస్తుందని పేర్కొన్నారు. తహసీల్దార్ ఏవీ రమణారావు, ఆర్ఐ సిరిగినీడి సత్యనారాయణ, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగారావు, జిల్లా పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షులు పుప్పాల గోపి పుప్పాల గోపి, ఉంగుటూరు ఇన్‌చార్జి ఎంపీడీవో అంజనేయులు, మండల సచివాలయ కన్వీనర్ డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ,సర్పంచ్ బంగారు సింధుమధు బాబు, ఆయా గ్రామాల వైకాపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయాల పరిరక్షణ బీజేపీ ధ్యేయం

విశాలాంధ్ర -కైకలూరు : మన దేవాలయం - మన హక్కు నినాదంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి పిలుపు మేరకు కిసాన్ మూర్చ ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణం లోని శ్యామలాంబ అమ్మవారి ఆలయం ముందు వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన మన దేవాలయం మన హక్కు కార్యక్రమంలో భాగంగా హిందూ బంధువుల వద్ద నుండి 1004 సంతకాలు సేకరించి ఈ ఉద్యమంలో వారిని కూడా భాగస్వాముల్ని చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జద్దు వీర వెంకట సత్యనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లా శ్యామల రాజు గౌడ్, కిసాన్ మోర్చా సోషల్ మీడియా ఏలూరు జిల్లా కన్వీనర్ మేడిశెట్టి అయ్యప్ప స్వామి,తలారి శేషగిరి,శవ్వల దుర్గాప్రసాద్, గంగుల గంగరాజు నేరెళ్ళ శ్రీను, తానంకి సాయి, బండి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా పోరాడి సమస్యలను పరిష్కరించుకుందాం

విశాలాంధ్ర - పెనుమంత్ర: సాగులో ఎదురవుతున్న సమస్యలపై సమిష్టిగా పోరాడి పరిష్కరించుకుందామని ఆక్వా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు పిలుపునిచ్చారు. జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో పెనుమంత్రలో సంగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి ఆక్వా రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సాగులో ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతున్నాయని చెప్పారు. ధర విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్, ధరలు, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో నాయకులు బోణం చిన్నబాబు, దాట్ల సోంబాబు, సోమరాజు, భూపతిరాజు శ్రీనివాసరాజు, వేగేశ్న సాయి రాజు, వివిధ గ్రామాల ఆక్వా రైతులు పాల్గొన్నారు.

డబ్బులిచ్చి మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తా : ఎంపీ శ్రీధర్ హామీ

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలో అప్పులు ఇచ్చి మోసపోయిన బాధితులను ఎంపీ కోటగిరి శ్రీధర్ బుధవారం కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకున్నారు. కష్టపడి కూడపెట్టుకున్న సొమ్మును వడ్డీ పేరుతో ఆశ చూపి కాజేశాడంటూ బాధితులు ఎంపీకి వివరించారు. బ్యాంకు ఉద్యోగం చేస్తున్న బాబూ రావు, మరో వ్యక్తి తమను మోసగించారని వీరు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వీరు కోరారు. తమ డబ్బును ఇప్పించాలని మొరపెట్టారు. వీరి ఆవేదన విన్న ఎంపీ ఎస్పీ మేరీ ప్రశాంతికి ఫోన్‌లో బాధితుల బాధను వివరించారు. వీరికి న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఫిర్యాదులు చేస్తున్నా తగిన స్పందన ఇప్పటివరకు లేదని ఎంపీ ఎస్పీకి తెలిపారు. దీనిపై స్పందించిన ఎస్పీ పది రోజుల్లో నిందితులను పట్టుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు. బాధితుల తరపున సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పలపాటి వరప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మట్టా సురేష్, లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ మాట్లాడారు. ఎంపీ జోక్యంతో ఎస్పీ స్పందించటంతో బాధితులు న్యాయం జరుగుతుందనే ఆశను వ్యక్తం చేశారు. ఎంపీ వచ్చిన సందర్భంగా కార్మిక సంక్షేమ శాఖ వైస్ చైర్మన్ దయాల నవీన్‌బాబు, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కొఠారు మోహన్, పలువురు సర్పంచ్‌లు, వివిధ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు.

యాళ్ల సాగర్ బాబుకు అభినందనలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారి గూడెం గ్రామానికి చెందిన యాళ్ల సాగర్ బాబు భారత జాతీయ స్థాయి సివిల్ సర్వీస్ పరీక్షలో విజయం సాధించి తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరి క్యాడర్లో పోస్టింగ్ పొందినందుకు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనంద్ శేఖర్ అభినందించారు. బుధవారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో దళిత, గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ ఆనంద్ శేఖర్ అధ్యక్షతన యాళ్ళ సాగర్ బాబుకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలుగు ఆనంద శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం సాధారణ విషయం కాదన్నారు.ఎంతో పట్టుదల,దీక్ష,కృషి ఉంటేనే అది సాధ్యమవుతుందన్నారు. ఐఆర్ఎస్ విజేత సాగర్ బాబు మాట్లాడుతూ సాధారణమైన గ్రామీణ ప్రాంత విద్యా సంస్థలలో విద్యాభ్యాసం చేసి మూడవ ప్రయత్నంలో ఐఆర్ఎస్ సాధించానని తెలిపారు. తాను పుట్టిన ప్రాంత అభివృద్ధికి అవకాశం ఉన్న మేరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానుకొండ కిషోర్, నాటక శాల వెంకటరాజు, న్యాయవాది గర్నికూటి రాంబాబు, కోడేటి సత్యనారాయణ సత్యానందం రమేష్ ,సత్యనారాయణ, దీపక్, మల్లిపూడి రవి, బ్యాటరీ నాగు, వంశి ,రవిబాబు ,సోమన ఇందిర తదితరులు పాల్గొన్నారు.

క్రీడ ప్రతిభ అవార్డు అందుకున్న ఎస్వీజీ స్కూల్

విశాలాంధ్ర - పెనుమంత్ర: జిల్లా క్రీడా ప్రతిభ అవార్డుకు మార్టేరు శ్రీ వేణుగోపాలన్నత పాఠశాల ఎంపికైంది. ఈ జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని భీమవరంలో జరిగిన కార్యక్రమంలో డీఈఓ నుంచి హెచ్ఎం సిహెచ్ సి ఎస్ ఎస్ రెడ్డి తో కలసి ఈ అవార్డు అందుకున్నట్లు పాఠశాల పిడి కర్రి కృష్ణారెడ్డి తెలిపారు. 2022-23 గాను జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులున్న పాఠశాలను ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు.తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో పథకాలు సాధించారన్నారు. దీనిని పరిగణలోకి తీసుకుని 47 పాయింట్లతో జిల్లాలో తమ పాఠశాల నాలుగు స్థానంలో నిలిచినట్లు చెప్పారు. అవార్డు అందుకోవడం పట్ల ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి, జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని, తదితరులు అభినందనలు తెలిపారు.

భీమడోలు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద లేఖర్లు పెన్ డౌన్

విశాలాంధ్ర - భీమడోలు : రిజిస్ట్రేషన్‌లను అన్ని పాత పద్ధతుల్లో స్టాంపుల ద్వారా కొనసాగించాలని కోరుతూ దస్తావేజు లేఖర్లు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు ఏలూరు జిల్లా భీమడోలులో దస్తావేజులేఖర్ల సంఘం పెన్ డౌన్ కార్యక్రమాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ పీఏఎస్ఎస్ఆర్.శర్మ కు లేఖర్ల సంఘ నాయకులు వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా లేఖర్ల సంఘనేతలు నందూరు శ్రీరామ్, వర్ధినీడి బాల మురళీకృష్ణ, శీమకుర్తి మురళి మాట్లాడుతూ లేఖర్ల వ్యవస్థను బ్రిటీష్ కాలం నుండి 1906లో ఏర్పాటుచేశారని, నేటివరకు కొనసాగుతుందని ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 వల్ల దస్తావేజు లేఖర్ల వ్యవస్థను నాశనం అవుతుందని తెలిపారు. ప్రైమ్ 2.0 వ్యవస్థ వల్ల పూర్వం బ్రిటిష్ కాలం నాటి దస్తావేజు పోయి తెల్లకాగితంపై దస్తావేజులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో బాలనాగు వేంకటేశ్వరరావు, నిమ్మల విశ్వ క్రిష్ణ బాలాజి, వెజ్జు నాగేశ్వరరావు, పరిగొండ విక్రమ్, వేమన సుధాకర్, పడవల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నా చెల్లళ్ల అనుబంధానికి ప్రతీక రఖీ

విశాలాంధ్ర-ఆకివీడు : అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ పౌర్ణమి అని. డిసిసిబి చైర్మన్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. బుధవారం ఆకివీడు శ్రీమతి సరోజినీ నాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఆకివీడు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పిల్లలకు మన పండగలు, సాంప్రదాయాల గురించి తెలిపే విధంగా ఈ కార్యక్రమం చేపట్టిన పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆకివీడు ఏఎంసీ చైర్మన్ షేక్ రసూల్ బీబీ, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మోరా జ్యోతి, విద్యార్థులు ఆయనకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్ , వైస్ ఎంపీపీ కిల్లి రామకృష్ణ, అంబటి రమేష్, గుర్రం హరితో పాటు వాలంటరీలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - కరప : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నిరుద్యోగం, విద్యుత్ చార్జీలు, అధిక ధరలు వ్యతిరేకంగా ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4 వరకు రాష్ట్రంలో జరుగు నిరసన కార్యక్రమంలో భాగంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. రాజశేఖర్ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. బుధవారం కరప మండలం గొర్రిపూడి, గురజానపల్లి గ్రామాలలో సిపిఎం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలను, అవలంబిస్తున్న విధానాలను ఈ సందర్భంగా ప్రజలతో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. రాజశేఖర్ తెలిపారు.

సారా నిందితులకు జైలుశిక్ష

విశాలాంధ్ర -బిక్కవోలు: సారా నిందితులకు ఆరు నెలలు జైలు శిక్ష విధించినట్లు బిక్కవోలు ఎస్సై బుజ్జిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బిక్కవోలుకు చెందిన అంబటి కొండయ్య, మామిడాడకు చెందిన కుదుపూడి కిరణ్ కుమార్, వాళ్ళిద్దరి దగ్గర 2020లో సారాతో పట్టుబడడంతో కేసు నమోదు చేసి అనపర్తి కోర్టులో హాజరు పరిచారు. అనపర్తి జేఎఫ్‌సి ఎం మెజిస్ట్రేట్ పి. చైతన్య వారికి ఆరు నెలలు జైలు శిక్ష పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.

యానాం మద్యం స్వాధీనం

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ లంక చిరంజీవి ఆధ్వర్యంలో ఎస్సై షేక్ ఖాసిం తన సిబ్బందితో కలిసి బుధవారం అనధికార మద్యం రవాణాపై తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో ఒక కారులో 75 యానాం మద్యం సీసాలు కలిగిన చౌటా చంద్రశేఖర్ అనే వ్యక్తిని పాలకొల్లు పట్టణంలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అతని వద్ద ఉన్న మద్యం సీసాలను, కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేసామని సిఐ చిరంజీవి తెలిపారు. అనధికారికంగా ఇతర రాష్ట్రాల మద్యం సీసాలు మన రాష్ట్రానికి తరలించడం చట్టరీత్యా నేరమని, ప్రజలు ఈ విష యంలో నిబంధనలను వ్యతిరేకిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

తాడిపర్రులో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - ఉంఢ్రాజవరం: తాడిపర్రులో శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం సంఘ అధ్యక్షుడు మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది లక్షల రూపాయలతో నిర్మించిన దేవాలయానికి అనేకమంది భక్తులు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. వేదమంత్రాలతో హెూమాలు నిర్వహించారు. వాయిద్యాల సందడిలో విగ్రహ ప్రతిష్ఠ చేపట్టారు. గ్రామ సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, సంఘ కార్యవర్గ సభ్యులు వంతపాటి కృష్ణమూర్తి, వి సుబ్బారావు, వి. గోవిందు, గాలి శ్రీను, నాగళ్ళ శ్రీను, పాశం రామకృష్ణ తదితరులు, పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నియోజకర్గంలో జనసేన పార్టీకి ఎదురు దెబ్బ

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. 2019 ఎనికల్లో రాజానగరం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన రాయపురెడ్డి చిన్నా సీఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాయపూరెడ్డి చిన్నా మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితుడినై వైకాపాలో చేరినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జక్కంపూడి రాజా అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.

నెహ్రూను పరామర్శించిన పాత్రికేయులు

విశాలాంధ్ర -గోకవరం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను బుధవారం ఆయన స్వగ్రామమైన ఇర్రిపాకలో గోకవరంమండల ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు . నెహ్రూ సోదరీ, వియ్యపురాలు తోట నాగలక్ష్మి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో నెహ్రూని ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించి సానుభూతి తెలియజేశారు. నెహ్రూ ను పరామర్శించిన వారిలో మద్దాల బ్రదర్స్, కరాసు శివరామకృష్ణ, మోటపర్తి ఆనంద్, మైపాల పాండురాజు, కొంగరపు రాజు, కంచుమర్తి రాజశేఖర్, మెప్పెల్లి జయరాజు, పెరవలి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నా చెల్లెలు అనుబంధాన్ని చాటేదే రక్షాబంధన్

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం : రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు మహిళా ప్రజా ప్రతినిధులు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ సమాజంలో అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల్ల మధ్య అనుబంధాన్ని చాటేది రక్షా బంధన్ అన్నారు. తనపై ప్రేమాభిమానాలు చూపతున్న మహిళా ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక అన్నగా, ఒక తమ్ముడిగా వారికి ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే బాలరాజుకు రాఖీ కట్టిన వారిలో కొయ్యలగూడెం జెడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి, వేలేరుపాడు జెడ్పిటిసి బుజ్జా రామలక్ష్మి, వేలేరుపాడు యంపిపి దేవి, టి. నర్సాపురం యంపిపి డి. లక్ష్మి ఉన్నారు.

వినాయకుడి గుడి ప్రారంభోత్సవంలో జగ్గిరెడ్డి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలో నార్కెడ్ మిల్లి గ్రామంలో బీసీ ఏరియాలో నూతనంగా నిర్మించిన వినాయకుడి గుడి ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి చిర్ల జగ్గిరెడ్డికి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, ఎంపీటీసీ పాలా చిన్న వెంకటరమణ, ఎక్స్ ఎంపీటీసీ బాలం బాబురావు, గ్రామ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ వై శివ రామ కృష్ణ మరియు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - ఆలమూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక భువనేశ్వరి చెరువుగట్టు వద్ద అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపాన్ని బుధవారం ఘనంగా

ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి కొత్తపేట శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే నిధుల నుండి 50 లక్షల రూపాయలు మంజూరు చేయించి నిర్మాణం పనులను ప్రారంభించామన్నారు. మిగిలిన పనులను పూర్తి చేసేందుకు జిల్లా పరిషత్ నిధుల నుండి 15 లక్షల రూపాయలను మంజూరు చేయించామని తెలియజేశారు. ఆలమూరు మండలంతో పాటు పరిసర ప్రాంతాల వారికి ఈ కళ్యాణమండపం ఎంతో సౌకర్యంగా ఉంటుందని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వ నిధులతో పాటు పలువురు కాపు నాయకుల వద్ద నుండి నిధులు సేకరించి అహర్నిశలు శ్రమించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి, మండల కాపు సంఘం అధ్యక్షులు, డాక్టర్ చల్లా ప్రభాకర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఎంపీపీ తోరాటి లక్ష్మణ్ రావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు కట్టని భూములకు వేలం పాటలు నిర్వహించాలి

విశాలాంధ్ర - గోకవరం : వేలంపాటలో పాడుకుని డబ్బులు కట్టని భూములకు తక్షణమే వేలంపాటలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి దేశెట్టి సురేష్ మాట్లాడుతూ సుందరమ్మ సత్రం భూములు వేలంపాటలు నిర్వహించడంలో ఎండోమెంట్ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోనై కాలయాపన చేస్తున్నారని అన్నారు. గతంలో రైతు కూలీ సంఘం పోరాడగా కొంత భూమిని వేలంపాటలు నిర్వహించారని, ఆ వేలంపాటలు నిర్వహించినప్పుడు వేలం పాటలో భూమి దక్కించుకున్న వారు ఒక సంవత్సరం శిస్తు ముందుగా చెల్లించాలని, చెల్లించలేని పక్షంలో ఆ భూమిని మరల వేలంపాటలు నిర్వహిస్తామని, ఎండోమెంట్ అధికారులు నిబంధనలు పెట్టారన్నారు. కానీ నిబంధనలు పెట్టిన అధికారులే అధికార, ప్రతిపక్ష నాయకుల ఒత్తిళ్లకు లోనై కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే వేలంపాటలో పాడుకుని శిస్తు చెల్లించని 21 ఎకరాలు మరియు పెండింగ్లో ఉన్న 16 ఎకరాలు మొత్తం 37 ఎకరాలకు భూములకు బహిరంగ వేలంపాటలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిసె చెల్లారావు గోలి ముసలయ్య కడవల అప్పారావు,వడ్లపాటి వెంకటలక్ష్మి,పిడిఎస్యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు ఆఖరు వరకు అభ్యంతరాల స్వీకరణ

విశాలాంధ్ర-భీమవరం: ఓటర్ల సవరణ ప్రక్రియ లో భాగంగా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్వీకరణ సెప్టెంబర్ నెలాఖరు వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్‌లో డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ జరుగుతుందని, అప్పటివరకు సవరణ జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారం లోగా పోలింగ్ స్టేషన్ల ఫైనలైజేషన్ చేయాలని అన్నారు. 1500 ఓటర్లు కన్నా ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్ల లో కొత్త పోలింగ్ స్టేషన్ల ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ లోపుగా తహశీల్దార్లు అన్ని పోలింగ్ స్టేషన్ల ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి చెక్ లిస్ట్ ఇవ్వాలని అన్నారు. సదరు మార్పుల పై జిల్లా స్థాయిలో చర్చించి ఎన్నికల కమిషన్ కు పంపడం జరుగుతుందన్నారు. తొలగించబడిన ఓటర్లను మరొకసారి సరిచూసుకోవాలని ఇఆర్వోలకు, ఎఇఆర్వోలకు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

విశాలాంధ్ర - ఉంగుటూరు : తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి నియామకాల్లో ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం బిజెపి ఆధ్వర్యంలో సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద, భక్తుల వద్ద సంతకాలు చేస్తున్నారు. బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి, తదితరులు ఉన్నారు. బొమ్మిడిలో కూడా మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అనంతలక్ష్మి ఆధ్వర్యంలో సంత కాల సేకరణ చేశారు.

యువగళం పాదయాత్ర విజయవంతానికి పూజలు

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం అమలాపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం యువతీ యువకుల అభివృద్ధి కోసం నారా లోకేష్ గత రెండు వందల రోజులుగా విజయవంతంగా చేస్తున్న యువగళం పాదయాత్ర మరింత విజయవంతంగా ముందుకు కొనసాగాలని లోకేష్‌కి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీని అభివృద్ధి పదం వైపు నడిపించాలని వైష్ణవి దుర్గ అమ్మవారి ఆలయం నందు తెలుగు మహిళలందరూ కొబ్బరికాయలు కొట్టి రాఖీలు సమర్పించి పూజలు చేయించారు. ఈ సైకో జగన్ పాలన పోయి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మహిళలందరూ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మీడియా కోఆర్డినేటర్ మాకిరెడ్డి విఎస్ఎస్ పూర్ణిమ, నియోజకవర్గ అధ్యక్షురాలు గెళ్ళ మీనా కుమారి, పేరూరి విజయలక్ష్మి ఇతర మహిళలు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ కర్ణాటక రాష్ట్ర చైర్మన్‌గా రాజా అమర్నాథ్

విశాలాంధ్ర-ఆకివీడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ వైస్ చైర్మన్ గా నిర్వహిస్తున్న ప్రముఖ న్యాయవాది రాజా అమర్నాథ్ ను ఆ సంస్థ కర్ణాటక రాష్ట్ర చైర్మన్ గా నియమించినట్లు బుధవారం రాజా నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిన్నసూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు వ్యాపార అభివృద్ధికి ఉపయోగపడే విధంగా రుణ సదుపాయం కలిగిస్తామని. దేశంలో నిరుద్యోగులందరికీ వారి సామర్థ్యాన్ని బట్టి ఉపాధి కల్పించడం ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.